# రాష్ట్ర ఎస్సీ సంక్షేమ అభివృద్ధి కమిటీ సభ్యునిగా బొమ్మి ఇజ్రాయిల్



**అల్లవరం, పెన్ పవర్, జూలై 27:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం శాసనమండలి నుండి ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ ని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ అభివృద్ధి కమిటీ సభ్యునిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఇజ్రాయిల్ మాట్లాడుతూ ఎస్సీ సంక్షేమానికి మరియు అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు సక్రమంగా అమలు అయ్యే విధంగా చూస్తానని, ఎస్సీలకు సంబంధించిన సంక్షేమ పథకాలు సక్రమంగా అమలయ్యే విధంగా ప్రయత్నం చేస్తానని, గత ప్రభుత్వం ఇదే పదవిలో నియమించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి మరియు నన్ను నమ్మి ఈ బాధ్యతను అప్పగించిన ప్రస్తుత ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూ॥ గోదావరి । ప॥ గోదావరి । ఏలూరు

# యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు

## జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం పెన్ పవర్ జూలై 27:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఖరీఫ్ సీజన్ పూర్తయ్యే వరకు రైతాంగానికి పూర్తిస్థాయిలో ఎరువుల సరఫరా చేసేలా చర్యలు గైకొనడంతోపాటు కృత్రిమ కొరతను సృష్టించకుండా పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని వ్యవసాయ,మార్కెట్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటన ద్వారా ఆదేశించారు.అవసరాలకు మించి యూరియా వినియోగంపై తప్పనిసరిగా రైతుల కు అవగాహన కల్పించి సాధ్యమైనంత మేరకు వాడకాన్ని తగ్గించాలని సూచించారు.సాగు నీటి నిర్వహణ పక్కాగా జరిగితేనే ఆశించిన ఫలితాలు వస్తాయని,యూరియా కృత్రిమ కొరత సృష్టించి రైతులను ఆందోళనకు గురిచేసే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.కాంప్లెక్స్ ఎరువులు తీసుకుంటేనే డీఏపీ విక్రయిస్తామని పలు ప్రాంతాల్లో వ్యాపారులు నిబంధనలు పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, అటువంటి వారిపై ఈసీ, వీడీ యాక్టు నమోదు చేయాలని ఆదేశించారు.రైతులు వంటల అవసరానికి మించి యూరియా అధికంగా వాడుతున్నారని, దీనివల్ల భూమి నిస్సార మవుతుందనే అవగాహనను రైతులకు కల్పించాలన్నారు.రసాయన ఎరువులు ఎక్కువ వినియోగించడం వల్ల భూసారం తగ్గి వంట ఉత్తత్తులపై ప్రభావం పడుతుందన్నారు.రైతులకు అవసరమైన మేరకు యూరియా వాడాలని భూసారం ప్రకారం శాస్త్రవేత్తలు సూచించిన మోతాదు లోనే రైతులు ఎరువుల వినియోగించేలా చూడాలన్నారు.అలాగని యూరియా కొరత ఉందనే అనుమానం రైతుల్లో తలెత్తకుండా చూడాలన్నారు. రైతులకు అవసరమైన మేరకు ఎరువులు అందుబాటులో ఉన్నాయనీ,యూరియా కొరత ఉందని కొన్ని మాధ్యమాలు, సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారం జరుగుతోందన్నారు. తప్పుడు ప్రచారం చేసే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతీ రైతు సేవా కేంద్రా నికి అవసరమైన మేర స్టాక్ అందుబాటులో ఉంచు కోవాలన్నారు.నానో యూరియా వాడకంతో కలిగే ప్రయో జనాలను,రైతులకు వివరిం చాలన్నారు.జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో 1,63,399 ఎకరాలలో వరి సాగు చేపట్టారని,దీనిలో ఇప్పటివరకు ఎదజల్లు నిదానం ద్వారా 15,744 ఎకరాలు,నాట్లు వేసే విధానంలో 73,250 ఎకరాలలో నాట్లు వేశారని, ఆగస్టు 15 నాటికి జిల్లాలో నాట్లు పూర్తవుతాయన్నారు. ఈ ఖరీఫ్ లో 42,493 మెట్రిక్ టన్నులు వివిధ రకాల ఎరువులు అవసరం కాగా ఇప్పటి వరకు 34,224 మెట్రిక్ టన్నులు పంటల సాగు కొరకు విక్రయించగా మిగిలిన 24,405 మెట్రిక్ టన్నులు ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు.యూరియా వాడకాన్ని తగ్గిస్తూ శాస్త్రీయ పద్ధతిలో ఎరువులు వాడకంపై రైతులకు అవగాహన పెంచాలన్నారు దీంతో నేల జీవశక్తి, మెరుగుపడి రసాయన ఎరువుల అవసరం తగ్గుతుందన్నారు.రైతులకు సాగునీటి కొరత లేకుండా ఉత్తమ సాగు నీటి నిర్వ హణ విధానాలను తప్పని సరిగా చేపట్టాలన్నారు.

# టాలీవుడ్ డైరెక్టర్ బోయపాటి శ్రీనివాసును కలిసిన తెలుగు తమ్ముళ్లు





**ఎటపాక,పెన్ పవర్,జూలై 27:**అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల తెలుగు తమ్ముళ్లు ప్రముఖ టాలీవుడ్ డైరెక్టర్ బోయపాటి. శ్రీనివాసుని ఆదివారం భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి (రామాలయం) ఆలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు, అనంతరం డైరెక్టర్ బోయపాటి. శ్రీనివాస్ మాట్లాడుతూ.. నందమూరి బాలకృష్ణ నటిస్తున్న అఖండ2 సినిమాను మోతుగూడెం అటవీ ప్రాంతంలో ఐదు రోజులపాటు షూటింగ్ ముగించుకొని హైదరాబాద్ వెళుతున్న క్రమంలో భద్రాచల శ్రీరాములవారిని దర్శించుకున్నామని, సీతారామచంద్ర స్వామి ఆశీస్సులు మాకు మెండుగా ఉంటాయని మా సినిమా సూపర్ డూపర్ హిట్టు కొడుతుందని అన్నారు,అదేవిధంగా ఎటపాక మండల తెలుగుదేశం పార్టీ తెలుగు తమ్ములతో కూడా ప్రేమ పూర్వకంగా మాట్లాడారు, రామాలయంలో ఒక చిన్నారి పాపతో కాసేపు సరదాగా మాట్లాడారు,ఈ కార్యక్రమంలో వల్లభనేని.చందు,విజ్జగిరి. రవితేజ స్థానిక భద్రాచలం తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పీ4లో బంగారు కుటుంబాలకు చేయూతనిస్తాం

## జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 27:**రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అత్యంత ప్రతిష్టాత్మకమైన పీ4 కార్యక్రమం లో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులు ఐదు కుటుంబాలను దత్తత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. దీనిలో భాగంగా జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో గుర్తించిన ఆరు కుటుంబాలకు ఆదివారం కాకినాడ ఎలక్ట్రికల్ ఈఈ ఉదయ్ భాస్కర్ ఆర్థిక సహాయం చేశారు. ఈఈ కుటుంబీకులు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, మణి దంపతులు చేతుల మీదుగా ఒక్కో కుటుంబానికి రూ.10వేలు చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన పేద కుటుంబాలను ఆదుకునేందుకు పీ4 కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జగ్గంపేట నియోజకవర్గం లో 8200 బంగారు కుటుంబాలు ఉన్నాయన్నారు. అయితే వీళ్లను ఆదుకునేందుకు జగ్గంపేటలో వనరులు లేవని బయట నుంచి ఇలాంటి వాళ్లను క్రోడీకరించు కొని పీ4లో భాగం చేస్తామన్నారు. 860 మంది మార్గద ర్శులు వచ్చారని, ఆగస్టు 15 లోపు ఎనిమిది వేల మందికి చేయూతనిచ్చే విధంగా ఈ పి4 కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళుతున్నామని, తొలిగా ఈ కార్యక్ర్ మాన్ని ఆదివారం ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే నెహ్రూ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, నాయకులు బస్వా చిన్నబాబు తదితరులు ఉన్నారు.

# మండపేటను తూర్పు గోదావరిలో విలీనం చేస్తాం

**సబ్ కమిటీని కలుద్దాం**

**రాయవరం కపిలేశ్వరపురం మండలంలు అంగీకారం కావాలి**

**జెఏసి సమావేశంలో ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు**

**మండపేట. పెన్ పవర్.జూలై 27 :** ప్రజల ఆకాంక్ష మేరకు మండపేట ను రాజమహేంద్రవరం కేంద్రం గా ఉన్న తూర్పు గోదావరి జిల్లాలో విలీనం చేసేందుకు కృషిచేస్తానని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు స్పష్టం చేశారు. తను ఎన్నికల ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. మండపేట లయన్స్ క్లబ్ కళ్యాణ మండపం లో ఆదివారం జె ఏ సి. చైర్మన్ కామన ప్రభాకరరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులు గా ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి, వైసిపి సీనియర్ నేత వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి, ఏం అర్ పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దూలీ జయరాజు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండపేట టౌన్, మండలం విలీనం చేసేందుకు ఇక్కడి ప్రజలు వంద శాతం సుముఖంగా ఉన్నారన్నారు. కాగా కపిలేశ్వరపురం, రాయవరం మండలాల్లో విభిన్న అభిప్రాయాలు ఉన్నాయన్నారు. తను మెజార్టీ ప్రజలు కోరుకునే విధానం లో పనిచేస్తానని స్పష్టం చేశారు. ఆయా గ్రామాల్లో పంచాయతీ తీర్మానాలు ఇవ్వాలన్నారు. దీని ప్రకారం ముందుకు వెళతామని పేర్కొన్నారు. తన నేతృత్వంలో జె ఏ సి నీ శాసన సభ సబ్ కమిటీ వద్దకు , ముఖ్యమంత్రి వద్ద కు తీసుకొని వెళతామని చెప్పారు. కామన మాట్లాడుతూ అందరం ఐక్యంగా మండపేట విలీనాన్ని సాధించాలని పేర్కొన్నారు. చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి మాట్లాడుతూ మునిసిపల్ కౌన్సిల్ తీర్మానం చేస్తామని చెప్పారు. మండపేట ప్రజల ఆకాంక్ష మేరకు రాజమహేంద్రవరం లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి మాట్లాడుతూ ప్రజాభిప్రాయ మేరకు మండపేట ను తూర్పు గోదావరి జిల్లాలో విలీనం చేయాలని కోరారు. తమ పార్టీ తరపున సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. జన సేన టౌన్ అధ్యక్షులు నామాల చంద్రరావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు బొల్లంరెడ్డి సత్యనారాయణ, గుండు తాతరాజు, రోటరీ ప్రతినిధులు బొబ్బా రామకృష్ణ, బిజెపి నాయకులు కోన సత్యనారాయణ, గోదావర్తి రామచంద్రరావు, మద్దాల సుబ్బారావు, కంకటాల



మురళీ,టిడిపి నాయకులు ఉంగరాల రాంబాబు, జొన్నపల్లి సూర్యారావు, మత్సా నాగు, వాదా ప్రసాద్, వైసిపి నాయకులు యారమటి వెంకన్న బాబు, వివిధ సంఘాల నాయకులు ఉండ్రసరపు అర్జున్, తిగిరెడ్డి మహేష్, మల్లువలస గణపతి, గాలంకి నాగేశ్వరరావు, ఎండి కరీం ఖాదారీ, పలు సంఘాల నాయకులు, జె ఏ సి సభ్యులు, జర్నలిస్ట్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గోవులు పట్టివేత




**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 27:** గండేపల్లిలో ఆదివారం వాహన తనిఖీలు చేస్తుండగా అక్రమంగా తరలిస్తున్న గోవులను పట్టుకున్నారు. దీనికి సంబంధించి జగ్గంపేట సీఐ వై ఆర్ కే శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం తుని నుండి చిలకలూరిపేట ఆవులు తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో గండేపల్లి ఎస్సై శివ నాగబాబు సిబ్బంది వాహన తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో నాలుగు ఆవు దూడలు, 12 ఎద్దు దూడలు పట్టుకుని వాహనాన్ని సీజ్ చేశారు. ఇద్దరిని అరెస్టు చేసి కేసు నమోదు చేశామన్నారు.

## రోటరీ క్లబ్ సామాజిక సేవలు ప్రశంసనీయం

**సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్**




కె గంగవరం పెన్ పవర్ జూలై 27: సమాజానికి సేవలు అందిస్తున్న రోటరీ క్లబ్ సేవలు అభినందనీయమని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు.ఆదివారం అన్నాయిపేట గ్రామంలో కాకినాడ రోటరీ క్లబ్ సౌజన్యంతో అన్నయపేట పంచాయతీ నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ (జల కళ్యాణం) ప్రారంభోత్సవం జరిగినది.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా గ్రామ సర్పంచ్ పెమ్మిరెడ్డి దొరబాబు, ముఖ్య అతిథులుగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, రోటరీ అధ్యక్షులు తడాలబుజ్జి రోటరీ సెక్రెటరీ సతీష్ లు పాల్గొన్నారు.అనంతరం జరిగిన సమావేశంలో వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ గ్రామంలో వాటర్ ప్లాంట్ నిర్మాణానికి సహకరించిన రోటరీ క్లబ్ సేవలను అభినందించారు.వాటర్ ప్లాంట్ నిర్మాణంతో సురక్షితమైన నీటిని పొందటం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం వైస్ ఎంపీపీ శాఖ బాబి, ఉప సర్పంచ్ చల్లా బుజ్జి గ్రామ పెద్దలు రావూరి సుబ్బారావు, పెమ్మిరెడ్డి మురళి, ఆకేటి భీమన్న, అన్నాయి పేట గ్రామపంచాయతీ పాలక సభ్యులు రోటరీ క్లబ్ కాకినాడ పాలక సభ్యులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ దొరబాబు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ కూడా ఉచితంగా మంచినీళ్లు అందిస్తున్నామని ప్రజలందరూ కూడా ఈ మంచినీరును సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి భాగస్వామిగా సహకరించిన రోటరీ క్లబ్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణీ, విద్యార్థులకు క్రీడా పరికరాలు అందజేశారు.

## కొమురం భీమ్ యూత్ అధ్యక్షులుగా పద్దం వెంకటకృష్ణ





**జీలుగుమిల్లి, పెన్ పవర్ ,జులై 27:** గిరిజన బిడ్డలకు ఏ సమస్య వచ్చినా కొమురం భీం యూత్ ఆదుకుంటుందని ఆ యూత్ నూతన అధ్యక్షులు పద్దం వెంకటకృష్ణ తెలిపారు. ఆదివారం జీలుగుమిల్లిలో తహసిల్దారు కార్యాలయం ఎదురుగా పీవీకే గ్రౌండ్ నందు సమావేశం నిర్వహించారు. ఈ యూత్ తరపున అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. కొమురం భీం జయంతి పురస్కరించుకొని పీవీకే గ్రౌండ్ లో అక్టోబర్ 22న విగ్రహ ప్రతిష్ట ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు .యూత్ వైస్ ప్రెసిడెంట్ గా తామ సింగన్న దొర, కార్యదర్శి మనకం ధర్మరాజు, సహాయ కార్యదర్శి బొగ్గం రాంబాబు, ట్రెజరీ ఊక రామ్ కుమార్, ఆర్గనైజింగ్ సభ్యులుగా కూరం భగవంతుడు భోజి, మోడియం సాయి, చింతం పుల్లారావు, పచ్చిక రమేష్, ఊక యశ్వంత్, మడకం తమన్న దొర, పొట్ట రాంబాబు, కట్టం రాజకుమార్, పండు సింగరాజు, కొవ్వాసి సింగరాజు లను ఏకగ్రీవం చేసినట్లు పద్దం వెంకటకృష్ణ తెలిపారు.

## తోటకు అభినందనల వెల్లువ



**మండపేట. పెన్ పవర్. జులై 27:** రాష్ట్ర సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ చైర్మన్ గా ఎంపికైన మండపేట వైసిపి ఇన్చార్జ్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులకు ఆదివారం మండపేట వైసీపీ కార్యాలయంలో కార్యకర్తలు, అభిమానులు అభినందనలతో ముంచెత్తారు. శాసనసభ కమిటీలలో అత్యంత కీలకమైన సబార్డినేట్ కమిటీ చైర్మన్‌గా ఆయన నియామకం జిల్లా ప్రజలకు ఆనందదాయకామని కార్యకర్తలు అభిమానులు పేర్కొన్నారు. వైసిపి పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయనకు పూల వర్షం కురిపించారు. సాలువాలతో పూలమాలతో ఆయన్ని కార్యకర్తలుఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మెండు బాపిరాజు, మారిశెట్టి సత్యనారాయణ,ఎర్రగుంట అయ్యప్ప, పట్టణ మాజీ అధ్యక్షులు ముమ్మిడివరపు బాపిరాజు, జిల్లా ఫుడ్ కమిటీ మాజీ సభ్యులు పేపర్తి సాంబు, మీగడ శ్రీనివాస్, సూరంపూడి సత్యప్రసాద్, జిన్నూరు సత్యసాయిబాబా, పెంకే గంగాధరం, యరామటి వెంకన్న బాబు, అంజూరి శ్రీనివాస్ చౌదరి, సిరంగు శ్రీను, లీగల్ సెల్ కన్వీనర్ టీ వీర గోవిందరావు, ప్రగడ సూరిబాబు, గంగుమల్ల శ్రీను, తదితరు పాల్గొన్నారు.

## తంటికొండ దేవస్థానం ఛైర్మన్‌గా బద్దిరెడ్డి అచ్చన్నదొర

**దేవస్థానం కమిటీని నియమించిన ఎమ్మెల్యే నెహ్రూ**

**గోకవరం , పెన్ పవర్, జులై 27 :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తంటికొండలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పదకొండు మంది సభ్యులతో కమిటీని నియమించారు.దేవస్థానం ఛైర్మన్ గా బద్దిరెడ్డి అచ్చన్నదొర చైర్మన్ గాను, సుంకర వీరమణి , ఏగి దుర్గాదేవి, నాగులపాటి అరుణ కుమారి చింతల నాగేశ్వరరావు బొట్టా రామకృష్ణ,పసుమర్తి సత్య కళ,సప్పిడి పెంటరాజు,మల్ల అమ్మాజీ,వల్లూరి ప్రసాద్ , మడకం పద్మ సభ్యులుగాఎక్స్ అఫీషియో మెంబర్ గా దేవస్థాన పురోహితులు పెద్దింటిదత్త ను నియమించడం జరిగింది. కమిటీ సభ్యులందరూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు, జ్యోతుల నవీన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో దేవస్థాన ప్రతిష్ట మసక బారిందని, సమిష్టి కృషితో, దైవ భావంతో శ్రీ వెంకటేశ్వర స్వామికి సేవలందిస్తూ, ఆలయ అభివృద్ధికి కృషి చేస్తూ స్వామివారు మహిమలను ఊరూరా, ఇంటింట విస్తరింప




చేయాలని కమిటీ సభ్యులకు తెలిపారు. జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ తంటికొండ దేవస్థానమంటే మా కుటుంబానికి ప్రత్యేక అనుబంధమని కమిటీ సభ్యులందరూ ఎంతో బాధ్యతగా ఆలయానికి వచ్చిన భక్తులందరికీ సకల సదుపాయాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తంటికొండ టిడిపి నాయకులు, కూటమి నాయకులు, రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి నియోజవర్గ స్థాయి మండల స్థాయి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రిపోర్టర్ నాగ శ్రీనివాస్‌కి పరామర్శ



**అమలాపురం పెన్ పవర్ జూలై 27:** పి గన్నవరం నియోజవర్గం అయినవిల్లి మండలం కొండుకుదురు గ్రామపంచాయతీ పరిధిలోని కొండుకుదురు లంక లో పితృవియోగంతో బాధపడుతున్న రిపోర్టర్ నాగ శ్రీనివాస్ ను ఆదివారం పలువురు పాత్రికేయులు అభిమానులు బంధువులు గ్రామస్తులు పరామర్శించారు. పరామర్శించిన వారిలో అమలాపురం ప్రభ రిపోర్టర్ సత్తి ప్రసాద్, అమలాపురం రూరల్ పెన్ పవర్ రిపోర్టర్ గోకరకొండ పద్మరాజు, అమలాపురం సీనియర్ నాయకులు గుమ్మల్ల సురేష్, తిక్క రాజా, అయినవిల్లి మండలం వీరవల్లి పాలెం గ్రామానికి చెందిన పెన్ షాట్ దినపత్రిక ప్రతినిధి గుర్రం రాంబాబు,మరో రిపోర్టర్ ముద్దన సుబ్రహ్మణ్యం, సానపల్లి లంక యస్.మూలపాలెం సొసైటీ మాజీ అధ్యక్షులు యాళ్ల బంగారం యాళ్ల భాస్కరరావు,గ్రామ శాఖ వైఎస్ఆర్సిపి కన్వీనర్ మేడిద వెంకటేశ్వరరావు( చిట్టి మాస్టర్), సుంకర సతీష్, చెయ్యేరు గ్రామపంచాయతీ జనసేన ఉపసర్పంచ్ త్సవటపల్లి వెంకటేశ్వరరావు, ర్యాలీ పృథ్వి తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## ముగ్గురు పేకాట రాయుళ్ళు అరెస్ట్

**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 27:** మండలంలోని కాత్రావులపల్లి గ్రామ వారు గరువు చెరువు ప్రాంతంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో ఆదివారం జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావు తన సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో ముగ్గురు పేకాట రాయుళ్లను అరెస్టు చేసి రూ.5150 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.







## రాష్ట్ర ముఖ్యమంత్రికు విద్యాశాఖ మంత్రికు ప్రత్యేక ధన్యవాదాలు

**రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్,సెక్రటరీ,బొర్రా నరేష్, మండల కూటమి నాయకులు కార్యకర్తలు**

**వి.ఆర్.పురం పెన్.పవర్.జూలై.27:** రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ చైర్ పర్సన్,గా రంపచోడవరం నియోజక వర్గ ఎమ్మెల్యే మిర్యాల శిరీష,దేవిను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు నియమించి నందుకు రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్,సెక్రటరీ, బొర్రా నరేష్,కుమార్, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్,సెక్రటరీ, బొర్రానరేష్,మాట్లాడుతూ ముంపు మండలాల్లో ఉన్న ప్రధాన సమస్య, పోలవరం నిర్వాసితుల సమస్యలు అలాంటి సమస్యలను కూడా మన ఎమ్మెల్యే మిర్యాల శిరీష,దేవి రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు దృష్టికి తీసుకుని వెళ్ళి సమస్య లను పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తున్నారని,కొని యాడారు.మండల కూటమి నాయకులు కార్యకర్తలు మండలంలోని ఉన్న ప్రతి సమస్యలను ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే శిరీష,దేవి దృష్టికి తీసుకుని వెళు ్ళతున్నారని,పోలవరం నిర్వాసితులు ప్రతి ఒక్కరూ ధైర్యంగా ఉండాలని,ఒక ప్రకటనలో తెలిపారు.

## గ్రామాల్లో పారిశుధ్యంపై చిత్తశుద్ధి ఏది

### సీజన్ వ్యాధుల వ్యాపించే అవకాశం కొరవడిన అధికారుల పర్యవేక్షణ



**సీతానగరం, పెన్ పవర్, జూలై 27:** గతకొన్నిరోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామాల్లో పారిశుధ్యం పడకేసింది. సీతానగరం మండలంలోని చాలా గ్రామాల్లో డ్రైనేజీ కాలువలు నిండిపోయి రోడ్డు పైకి ప్రవహిస్తున్నాయి, కొన్ని గ్రామాల్లో కాలనీల్లో వర్షపు నీరు వెళ్లడానికి లేక రోడ్డుపైకే నిల్వ ఉండడంతో చిన్నపాటి కాల్వలను తలపిస్తున్నాయి. పారిశుధ్యం పడకేయడంతో రాత్రి వేళల్లో దోమలు అధికమయ్యాయి అంతేకాకుండా దుర్వాసనను కూడా వెదజల్లుతున్నాయి, రాత్రి వేళల్లో ఇళ్లకు వెళ్లడానికి మహిళలు వృద్ధులు పిల్లలు భయపడుతున్నారు. కాలు బయటపెట్టాలంటేనే రాత్రి వేళల్లో భయం భయంగా తిరగవలసి వస్తుందని ఆయా గ్రామాల్లో కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, వర్షాలు అధికమైనప్పుడు సీజన్ వ్యాధులు కూడా ప్రభలే అవకాశం ఉంది. వాతావరణం సరిగ్గా లేనప్పుడు అధికారులు గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి, డ్రైనేజీల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలి. ముఖ్యంగా కాలనీ ల్లో ఎక్కడైనా నీరు నిల్వ ఉంటే బయటకు వెళ్లేలా చూడాలి, దోమల నివారణకు రాత్రి వేళల్లో ఫాగింగ్ కూడా చేయాలి. కానీ గ్రామాల్లో ఇవన్నీ చేసిన దాఖలాలు ఎక్కడ కూడా కనిపించడం లేదని ఆయా గ్రామాల్లో ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు, అధికారుల అలస్తత్వంతో మేము రోగాల బారిన పడాల్సిందేనా అని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో పారిశుధ్య పనులపై సమీక్ష చేయవలసిన మండల స్థాయి అధికారులు కూడా పట్టించుకోకపోవడంతో చెప్పేవారు లేక చేసేవారు లేక పారిశుద్ధ్యం లోపించడంతో ప్రజలు ఎక్కడ రోగాల బారినపడతానేమోమని భయాందోళనకు గురవుతున్నారు. సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తతచేయాల్సి ఉంది ఎవరు.. వర్షాకాలంలో ముఖ్యంగా సీజన్ వ్యాధులు ఎక్కువగా వచ్చే ప్రమాదముంది. సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తత చేయవలసిన ఆరోగ్య శాఖ కూడా గ్రామాల వైపు తొంగి చూడటం లేదు, సీజన్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కలిగించి మందులు పంపిణీ చేయవలసిన ఆరోగ్య శాఖ అధికారులు కూడా ఎవరేమైపోతే మాకేంటి అనుకున్నారో ఏమో కానీ గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు కానీ మెడికల్ క్యాంపులు కానీ నిర్వహించిన దాఖలాలు లేవు. మండల స్థాయిలో అధికారులు పారిశుధ్యం సీజన్ వ్యాధులపై శిక్ష చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది, ఇప్పటికైనా అధికారులు అలస్తత్వం వీడి గ్రామాల్లో పారిశుధ్యం పను లు సీజన్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తత చేయడం మెడికల్ క్యాంపులు నిర్వహణ వంటి కార్యక్రమాలను చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు,

## బాదం మొక్కలు నాటిన డా.శివరామకృష్ణ ప్రసాద్





**ఎటపాక, పెన్ పవర్, జూలై 27:**ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామపంచాయతీలో స్థానిక ఎంపీటీసీ స్థానిక సర్పంచ్‌ల సహకారంతో పురుషోత్తపట్నం లోని గ్రామస్తులు కలుపుకొని సెయింట్ ఆన్స్ స్కూల్ జంక్షన్ వద్ద నుంచి పురుషోత్తపట్నం వెళ్లే దారిలో ఎడమవైపున 50 బాదం మొక్కలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్. శివరామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మొక్కలు పెంచడం వలన సకాలంలో వర్షాలు పడతాయి, మొక్కలు కార్బన్ డయాక్సైడ్ తీసుకొని తిరిగి ప్రాణవాయువుని ఇస్తాయి మనకి, అంతేకాకుండా పక్షులకు మరియు ఉడతలకు ఆహారముగా బాదం కాయలు మీద వుండే తొక్కు, మరియు మండు వేసవిలో కూడా మనకి ఆహ్లాదమైన చల్లని వాతావరణాన్ని కలగజేస్తాయి అని తెలిపారు.ఎక్కువ కాలం బ్రతికి మరియు తక్కువ నీటి వసతులలో బ్రతుకుతుంది కాబట్టి ఈ మొక్కలు నాటడం ఎంపిక చేసుకున్నాను అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, పురుషోత్తపట్నం సర్పంచ్ బుద్ధ .ఆదినారాయణ, గుండాల ఎంపిటిసి గొంగడి. వెంకటరామిరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ రవ్వ సుబ్బయ్య , మహంతి వెంకట కృష్ణాజి, డివి శంకర్రావు, వాసవి ఐ కేర్ రవితేజ, సునీల్, శ్యామ్, భోగాల వీరారెడ్డి, సారెడ్డి పెద్ద శ్రీనివాసరెడ్డి, బారెడ్డి లక్ష్మారెడ్డి, గార్లపాటి శ్రీనివాస్, ఉప సర్పంచ్ చిన్న శ్రీనివాస్ రెడ్డి, చుంచు వెంకటేశ్వరరావు, పుట్టి అప్పారావు, వలవల నాగేంద్ర, కొండపల్లి నాగేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల వద్ద ఉచిత వైద్య శిబిరం





### వనవాసి కల్యాణ ఆశ్రమం డాక్టర్,శ్రీనివాసరావు

### వి.ఆర్.పురం మండల కోఆర్డినేటర్,ఐ.వి.వి.ప్రసాద్

**వి.ఆర్.పురం పెన్.పవర్.జూలై.27:** మండలంలోని అన్నవరం ప్రాథమిక పాఠశాల వద్ద ఆదివారం వనవాసి కల్యాణ ఆశ్రమం విశాఖపట్నం డాక్టర్,శ్రీనివాసరావు,వనవాసి కల్యాణ ఆశ్రమం మండల కోఆర్డినేటర్,ఐ.వి.వి ప్రసాద్,ఆద్వర్యంలో ఉచిత వైద్య శిబిరంలో130 మంది రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి,తగిన మందులు అందజేశారు.వనవాసి కల్యాణ ఆశ్రమం మండల కోఆర్డినేటర్,ఐ.వి.వి ప్రసాద్, మాట్లాడుతూ దీర్ఘ కాళిక వ్యాధులు,గుండె, కిడ్నీ,కేన్సర్, కళ్ళు,మహిళలకు సంబంధించిన వ్యాధులకు,విశాఖ పట్నం,వైద్యశాలలో ఉచిత సర్జరీలు,చేసి రోగులను తమ తమ గృహాలకు పంపించుతారని,ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, కోరారు.ఈ కార్యక్రమంలో నోముల రామారావు,కుంజా చిన్న రాముడు,బురక నాగయ్య,సోడి ముత్తయ్య,కుంజా రాజయ్య,బురక రాజేశ్వరి,కొవ్వాసి రాణి,కొవ్వాసి వెంకయ్య బొర్రా కామేశ్వరి,పెదపెట్ల రాములు,ఎం. రాంబాబు,కడుపు వెంకటరమణ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 27:** మండల గ్రామాల్లో ఎక్కడైనా సరే అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని జగ్గంపేట ఎస్ఐ టిరఘునాథరావు అన్నారు. ఆదివారం జగ్గంపేట మండల గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాల అనుమ తి ప్రాంతాలను ఎస్సై తన సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో ఎప్పుడూ నిఘా ఉంటుందన్నారు. గుండాట, పేకాట, కోడిపందాలు తదితర జూద క్రీడలకు ఎవరైనా పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలా పాలు జరుగుతున్నట్లు తెలిస్తే పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని కోరారు.

## క్రీడా పోటీలకు ఏర్పాట్లు చేసిన జవహర్ నవోదయ విద్యాలయం






**ఎటపాక, పెన్ పవర్, జూలై 27:** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల జవహర్ నవోదయ విద్యాలయంలో ఈనెల 29,30,31 తేదీలలో రీజినల్ స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలలో నిర్వహిస్తున్నట్లు విద్యాలయ వైస్ ప్రిన్సిపల్ కే. టి.ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు, ఈ విద్యాలయానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, అండమాన్ నికోబార్ ,లక్ష ద్వీపుల జవహర్ నవోదయ విద్యాలయాలనుంచి 90 మంది క్రీడాకారులు హాజరవుతున్నారని, క్రీడాకారుల ఆటల పోటీల కోసం టేబుల్ టెన్నిస్ హాలును సిద్ధం చేశామని, క్రీడాకారులతో వచ్చే ఎస్కార్ట్ ఉపాధ్యాయులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని తెలిపారు, ఈ కార్యక్రమంలో భాస్కరాచారి, సురేష్ కుమార్ రాంబాబు, జగన్, రాము ,చక్రి ,గిరీష్ రాయుడు, కుమారి ప్రవీణ, నిరూపమ, లక్ష్మీ ప్రియ, అధ్యాపక బృందం పాల్గొన్నారు...

## ఓట్లు కోసం తోట వెంకటాచలం మాదిరి కనిపించాలని మీసం గీయించుకున్న వ్యక్తి తోట నరసింహం

### టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆసక్తికర వ్యాఖ్యలు



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 27:** జగ్గంపేట కాపు కల్యాణ మండపంలో ఆదివారం జరిగిన సొసైటీ చైర్మన్ పదవీ స్వీకారోత్సవ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జగ్గంపేట నియోజకవర్గాన్ని ఏం అభివృద్ధి చేశారని జ్యోతుల నెహ్రూను కొందరు ప్రశ్నిస్తున్నారని వారికి ఇదే నా సమాధాన మన్నారు. 2004లో ఏవిధంగా రాజకీయ స్ట్రాటజీ ఉపయోగించారో దాన్ని వాళ్ళు ఇప్పుడు ఉపయోగిస్తున్నారన్నారు. అప్పుడు తోట నరసింహంకు టికెట్ ఇచ్చినప్పుడు వెంకటాచలం మాదిరి కనిపించడానికి మీసం గీయించేశారని అది జగ్గంపేట ప్రజలను మోసం చేసినట్టు కాదా అని ప్రశ్నించారు. సూర్యనారాయణమ్మ అనే మహిళ బాధ్యత తీసుకుంటానని చెప్పి మాట తప్పారన్నారు. వీరవరం సొసైటీకి పోటీ వద్దని తోట వెంకటాచలం కోరితే అక్కడి నుంచి నెహ్రూ పోటీకి ఎవరినీ దింపలేదని అది అప్పుడు ఉన్న నాయకులకు మాత్రమే తెలుసునన్నారు. శత్రువుకు అన్యాయం చేయని వ్యక్తి జ్యోతుల నెహ్రూ అని అది జగమెరిగిన సత్యమన్నారు. ఏరోజు తాను నోరు విప్పలేదని వారు మాట్లాడిన తీరుకి ఈరోజు సమాదానం చెపుతున్నానని అవి వాస్తవాలా కాదా అని నవీన్ ప్రశ్నించారు. రాంజీ చాలా అదృష్టవంతుడని తప్పు మాట్లాడినా వాళ్ల నాయకులు వెనకేసుకొచ్చారని కానీ ఎటువంటి తప్పు చేయని నాపై బురద చల్లారన్నారు. తాను చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నానని గతంలో ఆలోచనతో కాకుండా ఆవేశంతో నిర్ణయాలు తీసుకుని నా తండ్రిని నష్టపెట్టా, నేను కూడా నష్టపోయానన్నారు. కానీ ఆ పరిస్థితి మళ్లీ దాపురించకుండా జాగ్రత్త పడాల్సిన అవసరముందన్నారు. ఏదేమైనా సరే అటఅట అనే మాటలు ఎక్కువ వెళ్తున్నాయని ఏ మాట మీ చెవిన పడ్డ దాని గురించి పూర్తిగా అవగాహన కల్పించుకుని తమను అడగాలని తాము 24 గంటలు అందుబాటులో ఉంటున్నామని మీలో మీరే చర్చించుకుని ఏదేదో మాట్లాడవద్దని కార్యకర్తలకు స్పష్టం చేశారు. జ్యోతుల నెహ్రూ చేసిన అభివృద్ధి ఏమిటని అడుగుతున్నారని పూర్వపు జగ్గంపేటలో చాగ్నలాడు సాధించిన వ్యక్తి జ్యోతుల నెహ్రూ, పుష్కర ఎత్తిపోతల పథకం సాధించిన వ్యక్తి జ్యోతుల నెహ్రూ అన్నారు. మొన్న జరిగిన మీటింగ్లో పుష్కర ఎత్తిపోతల పథకానికి పేరు మార్చమన్నా సరే ఒప్పుకోలేదని తమకు పేరుతో దాని మార్పుతో పనిలేదని జనాల గుండెల్లో చిరస్థాయిగా ఉండే పేరు జ్యోతుల నెహ్రూ అన్నారు. మంచి చేయడం చాలా కష్టమని ఈ సంవత్సర కాలంలోనే తెలుసుకున్నానన్నారు. చెడు అయితే ఒక్క నిమిషంలో నియోజకవర్గమంతా పాకేస్తుందని మంచి చేసింది సంవత్సరమైనా ఎవరి చెవిన పడడంలేదని మంచి చేయడానికి చాలా అడ్డంకులు ఉన్నాయని ప్రజల కోసం ఎంతకైనా తెగించి మంచి చేసి చూపిస్తానని రాబోయే రోజుల్లో ఒక్కొక్కటిగా అభివృద్ధి చేసుకుంటూ వస్తామన్నారు. 2019 ఎన్నికల్లో జ్యోతుల నెహ్రూ లాంటి వ్యక్తిని ఓడించుకుని అభివృద్ధిలో 20 ఏళ్లు వెనక్కిపోయామన్నారు. గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో ప్రజావేదిక కూల్చేశారని, పోలవరం పక్కన పడుకోబెట్టారని, రాజధానిని నిర్వీర్యం చేశారని, రాష్ట్రంలో రోడ్డులన్నీ గుంతలమయం చేశారని, పది వేల కోట్లు అప్పుల ఊబిలోకి నెట్టేశారని మండిపడ్డారు. మళ్లీ చంద్రబాబు సీఎంగా గెలిచాక ప్రధాని మోడీ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహకారంతో మళ్లీ ఈ రాష్ట్రాన్ని దేశంలో అభివృద్ధి రాష్ట్రంగా పరుగులు పెట్టిస్తున్నారన్నారు. సంవత్సరకాలంలోనే గుంతలు పడిన రోడ్డులు పూడ్చామని, సీసీ రోడ్లు నిర్మించామని, సూపర్ సిక్స్ అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ రాష్ట్రాన్ని సంక్షేమంతో పాటు అభివృద్ధి చేస్తున్నామని జ్యోతుల నవీన్ పేర్కొన్నారు.

# సహకార సొసైటీలో రుణాల కోసం రాజకీయ సిఫార్సులు తీసుకురావద్దు





## జిల్లా డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు

**జగ్గంపేట, జూలై 27:** సొసైటీ బ్యాంకుల్లో రుణాల కోసం రాజకీయ సిఫార్సులు తీసుకురావద్దని జిల్లా డిసిసిబి బ్యాంకు చైర్మన్ తుమ్మల బాబు అన్నారు. కాకినాడ జిల్లా జగ్గంపేట కాపు కల్యాణ మండపంలో ఆదివారం జగ్గంపేట సొసైటీ చైర్మన్ ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించారు. ముందుగా జగ్గంపేట సొసైటీ బ్యాంకుకు ర్యాలీగా వెళ్లి చైర్మన్‌గా బుర్రి సత్తిబాబు, డైరెక్టర్లుగా నండ్ల చిరంజీవి, పాలిశెట్టి సతీష్ ప్రమాణస్వీకారం చేశారు. ఈసందర్భంగా జగ్గంపేట కాపు కల్యాణ మండపంలో నిర్వహించిన సమావేశానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్, డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. డీసీసీబీ చైర్మన్ తుమ్మలబాబు మాట్లాడుతూ సహకార వ్యవస్థలో జాగ్రత్తగా వ్యవహరించకుంటే చెడ్డపేరు తెచ్చుకోవాల్సి వస్తుందన్నారు. అవినీతికి తావు ఇవ్వకుండా సొసైటీలో అవకతవకలు జరగకుం డా చూసుకోవాలని అలాగే రాజకీయ ఒత్తిళ్లు తీసుకోవద్దని ఇటీవల జరిగిన సొసైటీ సమావేశంలో మేనేజర్లు, సిబ్బందికి చెప్పానన్నారు. సొసైటీ బ్యాంకుల్లో రుణాల కోసం రాజకీయ సిఫార్సులు చేయవద్దని వెల్లడించారు. డీసీసీబీను లాభాల బాటలో పెట్టాలని, రెండు సంవత్సరాల్లో అభివృద్ధి చేయాలనేది తన దృక్పదమన్నారు. 50శాతం రుణాలు వసూలు ఎక్కడ అయ్యాయో అక్కడే తిరిగి రుణాలు ఇవ్వడం జరుగుతుందని జగ్గంపేటలో ఇంకా 50శాతం రుణాలు వసూలు కాలేదన్నారు. నూతన చైర్మన్, డైరెక్టర్లు దీనిపై దృష్టి పెట్టాలన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ మాట్లాడుతూ సొసైటీ చైర్మన్ పదవి కష్టతరమైన దని చాలా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. రైతులంతా సకాలంలో రుణాలు చెల్లించి మళ్లీ రుణాలు పొందాలని సొసైటీ వ్యవస్థను కాపాడుకోవాలన్నారు. నూతన సొసైటీ చైర్మన్ బుర్రి సత్తిబాబు మాట్లాడుతూ జగంపేట సొసైటీ బ్యాంకు రుణాల రికవరీలో వెనుకబడి ఉందని తాను ఈ బ్యాంకులో రుణం పొందానని దాన్ని తిరిగి కట్టాల్సి ఉందని నా నుంచే ఈ రికవరీని మొదలుపెడుతు న్నానన్నారు. సభ్యులు, పెద్దల సహకారంతో అంద రికీ అవగాహన కల్పించి రుణ రికవరీ చేసి సొసైటీ అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. జగ్గంపేట ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ గతంలో జగ్గంపేట సొసైటీ బ్యాంకు జగ్గంపేట, ప్రత్తిపాడు, ఏలేశ్వరంకు కలిపి రూరల్ బ్యాంకుగా ఉండేదని అప్పుడు దీన్ని పెద్దోళ్లు పరిపాలన చేశారన్నారు. అది కాలక్రమేణ 1964 చట్టం ప్రకారం రూరల్ బ్యాంకు పదాన్ని తీసేసి సహకార వ్యవస్థగా ఏర్పడిందన్నారు. దీంతో దీని పరిధి జగ్గంపేట మ డలానికి పరిమి తమైందన్నారు. దరిమిలా మల్లిశాల, మామిడాడ సొసైటీలో అప్పులు విపరీతంగా తీసుకుని రైతాంగం కట్టలేని సందర్భంలో ఆ సొసైటీలను రద్దుచేసి అక్కడ ఆస్తులు, అప్పులను జగ్గంపేట సొసై టీలో చేర్చారన్నారు. తప్పనిసరి పరిస్థితిలో తన శ్రీమతిని సొసైటీ అధ్యక్షురాలిగా ఎంపికచేశామ న్నారు. సొసైటీని సమర్ధవం తంగా నిర్వహించామన్నారు. వందల కోట్లు టర్నోవర్ అవుతుందని చాలా జాగ్రత్తలు పాటించాలన్నారు. నాశ్రీమతి అధ్యక్షురాలిగా ఉన్న సమయంలో ఒక సంతకం వల్ల కొన్ని లోపాలు జరిగాయని దాని వల్ల లక్షల రూపాయిలు కట్టాల్సిన పరిస్థితి వచ్చిందని తాను తప్ప నిసరిగా కట్టి తీరుతానన్నారు. రుణగ్రహీతలు అందరితో మాట్లాడి రుణాలు కట్టించి సొసైటీని అభివృద్ధి బాటలో నడిపిం చాలన్నారు. అనంతరం సొసైటీ చైర్మన్ బుర్రి సత్తిబాబుకు ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు, శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షురాలు జ్యోతుల మణి, మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, అడబాల భాస్కరరావు, టీడీపీ, జనసేన నాయకులు ఉన్నారు.



# ఇన్చార్జిగా నియమితులైన వంటెద్దు బాబికి అభినందనలు

**అమలాపురం పెన్ పవర్ జూలై 27:** కాకినాడ అనకాపల్లి జిల్లాలకు ఇన్చార్జిగా నియమితులైన కాంగ్రెస్ పార్టీ కేకేసి రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి ని కాంగ్రెస్ పార్టీ నాయకులు అమలాపురం పట్టణం వంటెద్దు వారి వీధి లో ఆయన స్వగృహం వద్ద ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి సుగ్గ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ మాజీ చైర్మన్ కుడుపూడి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షులు ఏలేశ్వరపు రాధాకృష్ణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు పేరి శర్మ, కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి ముల్లేటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు కుడుపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ బాబిని ఇంచార్జిగా నియమించడం పట్ల తమకు చాలా ఆనందంగా ఉందని కార్మికులు కర్షకుల శ్రామికుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకు వెళ్లాలని ఆయా జిల్లాల్లో పర్యటించి స్థానిక సమస్యల పట్ల పరిష్కార మార్గం చూపే దిశగా ప్రయత్నం చేయాలని శ్రీను పేర్కొన్నారు.

# 9వ తేదీన జరగబోవు కోయ్ త్తోర్ పండూం దక్కట్‌ను జయప్రదం చేయండి

## ఆదివాసి గిరిజన సంఘం నాయకులు



**వి.ఆర్.పురం పెన్.పవర్.జూలై.27:** 9వ.తేదీన కూనవరం మండలంలో జరగబోవు కోయ్ త్తోర్ పండూం దక్కట్,కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని,ఆదివారం ఆదివాసి గిరిజన సంఘం నాయకులు,పిలుపునిచ్చారు.ఎంపిటిసి పూనెం ప్రదీప్ కుమార్,అధ్యక్షతనలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పులి సంతోష్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్ద ఎత్తున ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలతో కూడిన కళా నృత్యాలు,రేల ఆటలు,పాటలు ప్రదర్శించబడతాయని,ఆదివాసీలంతా కూనవరం అధికసంఖ్యలో తరలిరావాలని,కోరారు. వి.ఆర్.పురం కూనవరం,ఎటపాక,చింతూరు,మండలాల నుండి ఆదివాసీ నాయకులు ప్రజా ప్రతినిధులు ఉద్యోగస్తులు మేధావులు ప్రజలు యువతీ,యువకులు అందరూ పాల్గొంటారని,తెలిపారు.ఆదివాసీ సంస్కృతి సాంప్రదా యాలు కనుమరుగయ్యే పరిస్థితి ఉన్నదని,మన సాంప్రదాయాలను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్క ఆదివాసీ పై ఉందని వాటిని కాపాడుతూనే మన హక్కులు చట్టాల అమలుపై ఉద్యమించాలని,అన్నారు. ఈ సమావేశంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్,బాబు, బొరయ్య, కారంనాగేష్, మొట్టుం రాజయ్య,పులిబొజ్జి, కారం సుందరయ్య, పోడియం శ్రీరామ్ మూర్తి, సుబ్బారావు, లింగాపురం సర్పంచ్,సోడి శంకర్,కారం సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు గుర్తింపు.. ప్రగతికి చేయూత



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 27:** ప్రధాని నరేంద్రమోడీ మనసులోని మాట మన్ కి బాత్ కార్యక్రమం ద్వారా మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రతిభా వంతులను గుర్తించి చేయూతనిచ్చి పలువురికి ఉపాధి కల్పిస్తున్నారని బీజేపీ నాయకులు ప్రశంసించారు. తాడేపల్లిగూడెం వీకర్స్ కాలనిలోని 101వ పోలింగ్ బూత్ ఇంచార్జి గోకా మహాలక్ష్మి నివాసంలో ఆదివారం మన్ కి బాత్ ప్రసార కార్యక్రమం వీక్షించారు. బిజెపి మన్ కి బాత్ కార్యక్రమం జిల్లా ఇంచార్జి నరిసే సోమేశ్వర రావు మాట్లాడుతూ దేశంలోని మారుమూల కొండ ప్రాంతాలు పర్వత ప్రాంతాల్లో ఉన్న గ్రామాల్లో సైతం వివిధ రంగాల్లో ప్రతిభవంతులను గుర్తించి వారికి అన్ని విధాల చేయూతనిచ్చి అభివృద్ధి చేస్తున్న ఘనత ప్రధాని నరేంద్ర మోడీకే దక్కుతుందని ఆయన ప్రశంసించారు. మన్ కి కార్యక్రమం ద్వారా కవులు కళాకారులు రైతులు యువత క్రీడాకారులను వారిలోని ప్రత్యేకతలను గుర్తించి వారికి వృత్తుల్లో ఆధునిక శిక్షణ ఇవ్వడంతో పాటు ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నారని పేర్కొన్నారు. వారికి జాతీయ అంతర్జాతీయ స్థాయి గుర్తింపు మనకి బాత్ కార్యక్రమంలో ద్వారా లభిస్తున్నదని తెలిపారు. బిజెపి తాడేపల్లిగూడెం పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రధాని నరేంద్ర మోడీ మన్ కి బాత్ కార్యక్రమం వేదికగా ఎందరో వివిధ రంగాల ప్రతిభావంతులను గుర్తించి వారిని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. వారికి తగిన పురస్కారాలను అందిస్తున్నారు అన్నారు. బిజెపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమతి ఎన్నేటి వెంకటలక్ష్మి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించిన మన్ కి బాత్ కార్యక్రమం ఎంతో విశిష్టమైనదని వైవిధ్యమైనదని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో వివిధ రంగాల్లో ప్రతిభావంతులై గుర్తింపు అభివృద్ధి లేని ఎందరినో గుర్తించి వారికి చేయూతనిచ్చి అభివృద్ధి చేస్తున్నా రని కొనియాడారు. మహిళా మోర్చా నాయకురాలు శ్రీమతి గోకామహాలక్ష్మి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ మన్ కి బాత్ మనసులో మాట కార్యక్రమం ద్వారా ఎందరినో ఉత్తేజితలను చేస్తున్నారని పేర్కొన్నారు. వివిధ రంగాల వారిని గుర్తించి చేయూతనిచ్చి అభివృద్ధి చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచిమర్తి నాగేశ్వర రావు, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు, పట్టణ కార్యదర్శి కసిరెడ్డి నాగ దుర్గ, మహిళా మోర్చా నాయకులు సన్నిధి లక్ష్మీ దుర్గ, కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

# కోటిపల్లి పుష్కరఘాట్ వద్ద గోదావరి ఉధృతి

## పర్యాటకుల రద్దీ, అధికారుల హెచ్చరికలు



**కె గంగవరం పెన్ పవర్ జూలై 27:** గౌతమి గోదావరి నదిలో వరద ఉధృతి ఒక్కసారిగా పెరగడంతో కోటిపల్లి పుష్కరఘాట్ వద్ద గోదావరి ప్రవాహం మించిన స్థాయికి చేరింది. వరద ప్రవాహం మరింతగా పెరిగే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో కోటిపల్లి మరియు పరిసర గ్రామాల ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. గోదావరి ఉధృతి పెరగడం చూసేందుకు చుట్టుపక్క గ్రామాల నుండి పర్యాటకులు భారీగా తరలివచ్చారు. గాట్ పరిసరాల్లో సందడి వాతావరణం నెలకొంది. పర్యాటకులు గోదావరిలోకి దిగకుండా పామర్రు ఎస్సై జానీబాషా తమ సిబ్బందితో హెచ్చరికలు జారీ చేశారు. అధికారులు ప్రజలను గట్టె దాటకుండా జాగ్రత్తగా ఉండాలని, అవసరమైతే తక్షణమే భద్రతా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కాకినాడలో జూలై 28న పీజీఆర్ఎస్ వేదిక

**కాకినాడ, పెన్ పవర్, జూలై 27:** ప్రజా సమస్యల పరిష్కారా నికి కీలకంగా నిలిచిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమం జూలై 28 సోమవారం నాడు కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు తత్సమయానికి తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. పీజీఆర్ఎస్ వేదికకు హాజరుకావలసిన అర్జీదారులు తమ ఫిర్యాదులను ముందుగానే Meekosam.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ఫిర్యాదు స్థితిని తెలుసుకోవాలనుకునే వారు 1100 (డబుల్ వన్ డబుల్ జీరో) నంబర్‌కు కాల్ చేయవచ్చని ఆయన తెలిపారు.

# పేకాట గుట్టురట్టు రాజవొమ్మంగి ఎస్ఐ నరసింహమూర్తి పటిష్ట చర్య

**రాజవొమ్మంగి, పెన్ పవర్ జూలై 27 :** గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఆరుగురిపై పోలీస్ విభాగం పటిష్టంగా స్పందించింది. శనివారం సాయంత్రం రాజవొమ్మంగి ఎస్ఐ ఈ. నరసింహమూర్తి పర్యవేక్షణలో, పంచాయతీ పరిధిలోని ఓ ప్రదేశంలో నిర్వహించిన దాడిలో 104 పేకాట ముక్కలు, రూ.1910 నగదు స్వాధీనం చేసుకున్నారు. నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేసి, విచారణ కొనసాగిస్తున్నారు. రాజవొమ్మంగి పోలీసు విభాగం ఇటీవల అసాంఘిక కార్యక లాపాల నిరోధానికి ప్రత్యేక దృష్టి పెట్టింది. ఈ దాడితో, పేకాట వంటి అక్రమాలు ఎంత చిన్న స్థాయిలో జరిగినా ఉపేక్షించబోమన్న సంకేతం ఇవ్వాలని ఎస్ఐ నరసింహమూర్తి తీరు చాటుతోంది. గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు ఆయన తీసుకుంటున్న చర్యలు ప్రజల మద్దతు పొందుతున్నాయి.



# కోట ఉచిత డెంటల్ వైద్య శిబిరం

**కె గంగవరం పెన్ పవర్ జూలై 27:** కే గంగవరం మండలం కోట గ్రామంలో ద్రాక్షారామం హ్యాపీ డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ పి. హర్ష కుమార్ నేతృత్వంలో నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు 50 మందికి దంత వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన మందులు, పేస్టులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు శిబిరాన్ని ఏర్పాటు చేసిన వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఇలాంటి ఆరోగ్య శిబిరాలు మరింతగా నిర్వహించాలని వారు అభిప్రాయపడ్డారు.

# ఉత్తరాంధ్ర నేతలకు గౌరవం..

## టిడిపి హయాంలోనే సాధ్యం..మాజీ ఎమ్మెల్యే చిన్నం బాబు రమేష్

**దేవీపట్నం,పెన్ పవర్,జూలై27:** ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధితో పాటు అక్కడి నాయకులకు గౌరవం కల్పించడంలో తెలుగుదేశం పార్టీనే అగ్రగామి అని రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు చిన్నం బాబు రమేష్ అన్నారు.

ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ....ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో టీడీపీ ముఖ్యపాత్ర వహిస్తోందని,అక్కడి నాయకులకు ఉన్నత పదవులు దక్కేలా ప్రోత్సహిస్తోంది అని చెప్పారు.వెనుకబడిన ప్రాంతమైన ఉత్తరాంధ్ర నుంచి అశోక్ గజపతిరాజుకు గోవా గవర్నర్ పదవి, కింజరపు రామ్మోహన్ నాయుడుకి కేంద్ర విమానయాన శాఖ బాధ్యతలు,సామాన్య కుటుంబానికి చెందిన అప్పలనాయుడిని లోకసభ సభ్యునిగా ఎంపిక చేయడం వంటి ఉదాహరణలు టీడీపీ నాయకత్వంలోనే సాధ్యమయ్యాయని ఆయన చెప్పారు.వైఎస్సార్ కాంగ్రెస్ పాలనలో అవమానం. గత ఐదేళ్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ఉత్తరాంధ్రకు న్యాయం జరగలేదని,ఇక్కడి నాయకులను అవమానించే ధోరణితో వ్యవహరించారని చిన్నం



బాబు ఆరోపిం చారు. అశోక్ గజపతిరాజు వంటి నిజాయితీ గల నాయకుడిపై అక్రమ కేసులు పెట్టి మానసికంగా వేధించడంతో పాటు, అనుచిత పదాలతో అవమానించారని తెలిపారు. ఇది ఉత్తరాంధ్ర ప్రజల గౌరవానికి తూటాలు వేసిన చర్యగా అభివర్ణించారు.చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి పరుగులు ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి పునఃప్రారంభమైందని అన్నారు. విశాఖపట్నంలో అనేక పరిశ్రమలు,సమాచార సాంకేతిక సంస్థలు వస్తున్నాయని,విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు,విమానాశ్రయం,ఉక్కు పరిశ్రమ, రైలు మండలి కార్యాలయం వంటి ప్రాజెక్టులు ఒక్క సంవత్సరంలోనే ముందుకు వెళ్లడం గర్వకారణమన్నారు.

**సుజల స్రవంతి పథకానికి నిధుల కేటాయింపు:** ఉత్తరాంధ్రలోని ప్రజలకు సాగు,తాగునీటి అవసరాలను తీర్చేందుకు ముఖ్యమైన ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకానికి ముఖ్యమంత్రి నిధులు కేటాయించారని చిన్నం బాబు తెలిపారు.ఇది ఉత్తరాంధ్ర ప్రజల పట్ల చంద్రబాబు గారి చూపిస్తున్న ప్రేమాభిమానానికి, ఆధారంగా నిలుస్తుందన్నారు.తెలుగుదేశం పార్టీ హయాంలోనే ఉత్తరాంధ్రకు గౌరవం,అభివృద్ధి రెండూ దక్కుతాయి. ప్రజలు దీనిని గమనించి ఆశీర్వదిస్తున్నారు అని చిన్నం బాబు రమేష్ పేర్కొన్నారు.

# సమాజ సేవలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ముందుంటుంది

## రోటరీ క్లబ్‌తో కలిసి ఆరోగ్య నీటి ప్లాంట్ ప్రారంభం .. కుట్టుమిషన్లు, క్రీడా పరికరాల పంపిణీ







**రామచంద్రపురం, జూలై 27 ,పెన్ పవర్:** సమాజ సేవలో విశేష పాత్ర పోషిస్తున్న సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ మరోమారు తన సేవా దృక్పథాన్ని చాటుకుంది. ఆదివారం అన్నాయిపేట గ్రామంలో రోటరీ క్లబ్ సహకారంతో సురక్షిత మినరల్ వాటర్ ప్లాంట్ (జల కళ్యాణం)ను ప్రారంభించిన ఫౌండేషన్, గ్రామ ప్రజలకు శుభవార్త అందించింది.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పెమ్మిరెడ్డి దొరబాబు సభాధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, రోటరీ అధ్యక్షులు తడాల బుజ్జి, సెక్రటరీ సతీష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ, "స్వచ్ఛమైన నీటి కోసం అనేక గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్య పరిష్కారానికి లిలిరోటరీ క్లబ్ చేసిన ప్రయత్నం అభినందనీయం. ఫౌండేషన్ తరఫున ఇటువంటి సేవా కార్యక్రమాలకు ఎప్పుడూ మద్దతు ఉంటుంది," అని తెలిపారు. ఆరోగ్య రక్షణకు శుద్ధ జల వినియోగం ఎంతో కీలకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామచంద్ర పురం వైస్ ఎంపీపీ శాఖ బాబి, ఉప సర్పంచ్ చల్లా బుజ్జి, గ్రామ పెద్దలు రావూరి సుబ్బారావు, పెమ్మిరెడ్డి మురళి, ఆకేటి భీమన్న, పంచాయతీ సభ్యులు, రోటరీ క్లబ్, ఫౌండేషన్ కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సర్పంచ్ దొరబాబు మాట్లాడుతూ, "ఇప్పుడు అన్నాయిపేటలోని ప్రతి ఇంటికి ఉచితంగా మంచి నీరు అందేలా చర్యలు తీసుకున్నాం.దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి" అని కోరారు. అనంతరం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్ల పంపిణీ, విద్యార్థులకు క్రీడా పరికరాల పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ పేదల సర్వతోముఖ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యం, విద్య, ఉపాధి రంగాల్లో నిరంతరం సేవలు అందిస్తోంది. రోటరీ క్లబ్‌తో కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా సమాజ హితానికి మరో మంచి ఉదాహర ణను చూపించారు.

# కూటమి పాలనలో అభివృద్ధి పరుగులు పెడుతుంది

## ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**ఆలమూరు, పెన్ పవర్,జూలై 27:** 14 నెలల క్రితం ఈ రాష్ట్రంలో ఏ పౌరుడినైనా మీ రాజధాని ఏది అని అడిగితే చెప్పలేని దుస్థితి ఉండేదని, కూటమి అధికారంలోకి వచ్చాక ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి దేశంలోనే తలమానికంగా అభివృద్ధి చెందుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. మండలంలోని సంధిపూడి లో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆదివారం ఆయన కూటమి నాయకులతో కలిసి పాల్గొన్నారు. ముందుగా ఆయన మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక రైతులు విద్యుత్ సమస్యలపై ట్రాన్స్ఫార్మర్ కొరకు అభ్యర్థించగా అప్పటికప్పుడే విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని సూచించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కూటమి పాలనలో జరుగుతున్న అభివృద్ధి, అందుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ క్రమంలో పలువురిని కూటమిపాలనపై ఎమ్మెల్యే అభిప్రాయాలు తెలుపమని అడగగా వారంతా సంతృప్తి వ్యక్తం చేశారు. కూటమి పాలనలో తమకు తల్లికి వందనం, పెరిగిన పెన్షన్, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు. ఇంకా ఈ ఏడాదిలో ఏమి మంచి జరిగిందో చెప్పాలని ఎమ్మెల్యే వారిని అడుగగా రహదారులు బాగుపడ్డాయని, గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం జరుగుతుందని ఎమ్మెల్యేకు గ్రామస్తులు తెలిపారు.
కూటమిపాలనపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, ఒకపక్క సంక్షేమం మరొకపక్క అభివృద్ధి తో పాటు రాష్ట్రానికి గుండెకాయ లాంటి అమరావతి, పోలవరం నిర్మాణాలు పరుగులు పెడుతున్నాయని ఎమ్మెల్యే బండారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.





# పెరికలు ఐక్యతగా ఉండాలి

## రాష్ట్ర అధ్యక్షుడు రాఘవరావు

### కాకినాడ జిల్లా పెరిక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

### జిల్లా పెరిక అధ్యక్షుడిగా వనపర్తి బద్రి





**ప్రత్తిపాడు, పెన్ పవర్, జూలై 27:** ప్రత్యేక శ్రేణికే చెందినప్పటికీ రాజకీయంగా, సామాజి కంగా ఇప్పటికీ పట్టుబలంగా ఉన్న పెరిక (పురగిరి క్షత్రియులు) సామాజికవర్గం రాష్ట్రవ్యాప్తంగా పెరికులలో చైతన్యాన్ని రేకెత్తించే ఉద్దేశ్యంతో తాజాగా కాకినాడ జిల్లాలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం విశేషం. ఈ సంఘటన కేవలం సంఘ పరిపాలనా చర్యగా మాత్రమే కాక, శ్రేణి సంక్షేమానికి కేంద్ర బిందువుగా మారబోతోందని భావన పెరుగుతోంది. ప్రత్తిపాడు కేంద్రంగా నిర్వహించిన బహిరంగ సమావేశం సామూహిక ఐక్యతకు ఉదాహరణగా నిలిచింది.

**ఐక్యతే ఆయుధం- సంఘ శక్తికి మార్గదర్శనం**

రాష్ట్ర అధ్యక్షుడు కత్తిక రాఘవరావు సమావేశంలో చేసిన వ్యాఖ్యలు ఆత్మవిశ్వాసానికి నీరుపోసినట్టయినవి. "పెరికులు ఐక్యతగా ఉంటేనే అభివృద్ధి సాధ్యం. సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో స్థిరంగా నిలబడాలంటే మనం విడివిడిగా కాకుండా సమగ్ర శక్తిగా మారాలి" అని ఆయన పేర్కొనడం, శ్రేణికి దిశానిర్దేశకంగా మారింది. ఇప్పటికే తెలంగాణలో కైరతాబాద్‌లో, ఆంధ్రప్రదేశ్‌లో గుంటూరు జిల్లా వద్దేశ్వరం వద్ద పెరికల కోసం నిర్మించిన కార్యాలయ భవనాల ప్రస్తావన, సంఘం సంకల్పానికి ప్రతీక. భవిష్యత్ లక్ష్యంగా జిల్లాల వారీగా కమ్యూనిటీ హాల్స్ నిర్మించాలన్న సూచన, సంఘ నిర్మాణాన్ని వ్యూహాత్మక స్థాయికి చేర్చే ప్రయత్నంగా కనిపిస్తోంది.

**కాకినాడ జిల్లా కమిటీ.. సామాజిక చైతన్యానికి కొత్త చాప్టర్**

నూతనంగా ఎన్నికైన వనపర్తి వీరభద్రరావు (బద్రి) నేతృత్వంలోని జిల్లా కార్యవర్గం, సంఘ లక్ష్యాలను స్థానిక స్థాయిలో నిలబెట్టేందుకు ప్రతిజ్ఞబద్ధమైంది. ఆయన ప్రకటన ప్రకారం, కాకినాడలో అర ఎకర స్థలంలో పెరికల కోసం కళ్యాణ మండపం, అన్నవరంలో సత్రం నిర్మాణం వంటి సంకేతాత్మక నిర్ణయాలు సంఘ స్వావలంబనకు బలాన్ని ఇచ్చే చర్యలు.

**రాజకీయ ప్రాతినిధ్యం.. లక్ష్యం దిశలో కృషి కావాలి**

ఈ సమావేశంలో పాల్గొన్న నరిశెట్టి చంద్రశేఖర్, రాలి సూర్యనారాయణ, తిబిరిశెట్టి వెంకటేశ్వరరావు, యడ్ల సుబ్రహ్మణ్యం, మదినే దొరబాబు తదితరులు పలు అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా పెరికులు రాజకీయంగా ఆత్మస్థైర్యంతో ఎదగాలన్న ఆకాంక్ష గట్టిగా వినిపించింది. రాజకీయ వ్యవస్థలో తాము అండగా నిలవాలంటే, స్వంత శ్రేణిలో నుంచి నాయకత్వాన్ని స్థిరీకరించుకోవాలన్న పిలుపు సమర్థవంతంగా ప్రతిధ్వనించింది.

**ప్రతినిధుల అణుశక్తి .. ఉద్యమాల చిహ్నాలు**

విశాఖ, అనకాపల్లి, ఉభయగోదావరి జిల్లాల నుంచి వందలాది మంది హాజరై, ఈ సంఘ సమావేశాన్ని భవ్యంగా మార్చారు. ఇది స్థానికతకు అతీతంగా సంఘ ఐక్యతను ప్రతిబింబిస్తోంది. ఒకప్పుడు దశాబ్దాలుగా సంఘం అనుసరణకే పరిమితమైన పెరిక వర్గం, ఇప్పుడు కార్యాచరణ మోడల్ వైపు అడుగులు వేస్తోంది.




# వాడపాలెంలో అనుమానాస్పద పరిస్థితుల్లో యువకుడి మృతి



**కొత్తపేట, పెన్ పవర్, జూలై 27:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని కొత్తపేట మండలం, వాడపాలెంలో ఆదివారం ఒక యువకుడు అనుమానాస్పద పరిస్థితుల్లో ఉరేసుకుని మృతి చెందాడు. ఈ దురదృష్టకర సంఘటన వాడపాలెం ఏటిగట్టు పైన గల పశువుల పాకలో చోటుచేసుకుంది.మృతుడు బండారు పేట గ్రామానికి చెందిన పంతాడి చిన్న (వయస్సు: 21), తండ్రి తాతారావు. యువకుడు అగ్నికుల క్షత్రియ కులానికి చెందినవాడిగా స్థానిక ఎస్.ఐ.,జి.సూరేంద్ర తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, ఈ మృతిని అనుమానాస్పద మృతిగా పరిగణించి విచారణ ప్రారంభించారు. మృతదేహాన్ని కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి శవ పరీక్ష (పోస్ట్‌మార్టం) నిర్వహించారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు, స్థానికుల నుంచి సమాచారం సేకరిస్తున్నారు. యువకుడి మృతికి గల కారణాలపై స్పష్టత కోసం దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. పంతాడి చిన్న మృతి పట్ల గ్రామస్థులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోలీసులు ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించనున్నట్లు ఎస్.ఐ పేర్కొన్నారు.



## ముద్రగడ ఆరోగ్యం కోసం నూకాలమ్మ తల్లికి వైసీపీ నేతల పూజలు

**ప్రత్తిపాడు, పెన్ పవర్, జూలై 27 :** మాజీ మంత్రి వైసీపీ పిఏసి సభ్యులు ముద్రగడ పద్మనాభం ఆరోగ్యం మెరుగుపడి సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగిరావాలని మండలంలో ఉత్తరకంచి గ్రామంలో వైసీపీ నాయుకులు గ్రామ దేవత నూకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముద్రగడ పద్మనాభం నియోజకవర్గానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయుకులు గొల్లపల్లి దొరబాబు, కందా మాణిక్యం, బొడ్డు చిన్నా, చెలపరెడ్డి చక్రయ్య, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## మోదుకూరు సొసైటీ ఛైర్మన్ ఈదలకు యువత అభినందన



**ఆలమూరు, పెన్ పవర్,జూలై 27:** మండలంలోని మోదుకూరు సొసైటీ ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసి ఈదల వీర్రాజు చౌదరిని ఆయన నివాసమైన గుమ్మిలేరు లో ఆదివారం స్థానిక బిసి సంఘ యువత అభినందించి సత్కరించారు. అలాగే ఛైర్మన్ వీర్రాజు హయాంలో సొసైటీ ద్వారా రైతులకు మరిన్ని ఉత్తమ సేవలు అందించి అభివృద్ధి పథంలో నడిపించాలని వారంతా ఆకాంక్షించారు. అలాగే ఛైర్మన్ వీర్రాజు మాట్లాడుతూ మీ ఆకాంక్షకు తగ్గట్టుగా తన సేవలు ఉంటాయని రైతులు అందరూ నిరాటంకంగా తమ సాగును కొనసాగించాలని ఆయన కోరారు. సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన రైతాంగానికి విజ్ఞప్తి చేశారు.

## నంది అవార్డు గ్రహీత అబ్బులుకు ఘన సన్మానం



**ఆలమూరు, పెన్ పవర్,జూలై 27:** ఆలమూరు:జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్స్ ప్రతిభావంతుల ఎంపికలో ఆలమూరు మండలం కలవచర్ల గ్రామానికి చెందిన విఆర్వో,సీనియర్ గ్రాండ్ మాస్టర్ తాతపూడి అబ్బులు కి సినీ హీరో,మార్షల్ ఆర్ట్స్ ఫైటర్ భానుచందర్ చేతులు మీదుగా అబ్బులు విజయవాడలో నంది అవార్డు స్వీకరించారు. ఈ సందర్భంగా నంది అవార్డు గ్రహీత ను ఆలమూరు లోని డాక్టర్ చల్లా స్వగృహంలో మార్షల్ ఆర్ట్స్ గౌరవ అధ్యక్షులు,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో ఆలమూరు శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం వారు తాతాపూడి అబ్బులు ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ చల్లా మాట్లాడుతూ మన ఆలమూరు మండల వాసి ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ విభాగాలలో అనేక రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన సీనియర్ గ్రాండ్ మాస్టర్ తాతపూడి అబ్బులు నంది అవార్డు గ్రహీత కావడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం అధ్యక్షుడు చల్లా నానాజీ,సెక్రటరీ ఎలుగుబంటి సాయిబాబు,జాయింట్ సెక్రటరీ శ్రీపతి వీర్రాజు,ట్రెజరర్ శిరిగినీడి పట్టాభి,ఆలమూరు ఉపసర్పంచ్ చల్లా లక్ష్మిభూషణం,డైరెక్టర్ వెంపల సత్తిబాబు,నాయకులు చల్లా భూషణం,చల్లా సుధీర్ కుమార్,చల్లా సత్తిబాబు, సామంతుల నాని,జవ్వాది పల్లయ్య,ఎలుగుబంటి వెంకన్న,టవర్,రాజు,రాజాని సుబ్రహ్మణ్యం,ప్రభ టైలర్,శెట్టి బాబి,లంకే వెంకటరెడ్డి,ఎరుకొండ గణేష్,కొపనాతి శ్రీను,నార్గని సెంథిల్ కుమార్,ఐ ప్రసాద్,చల్లా సుధీర్ యూత్ పైడికొండ పెదబాబి,ఆచంట నాగసాయి, కొండేపూడి దుర్గా ప్రసాద్,కొమ్మిశెట్టి పృధ్వీ,పందిరి సందీప్,షేక్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.





# తాళ్ళపూడి గ్రామంలో పడకేసిన పారిశుధ్యం

**తాళ్ళపూడి, పెన్ పవర్, జూలై 27:** గతకొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా తాళ్ళపూడి గ్రామంలో పారిశుధ్యం పడకేసింది. తాళ్ళపూడిలోని పంచాయతీ రోడ్లపై చాలాచోట్ల వర్షపు నీరు నిలిచిపోతుంది. వర్షపు నీరు వెళ్లడానికి వీలులేక రోడ్డుపైనే నిల్వ ఉండడంతో చిన్నపాటి కాల్వలను తలపిస్తున్నాయి. పారిశుధ్యం పడకేయడంతో రాత్రి వేళల్లో దోమలు అధికమయ్యాయని, అంతేకాకుండా దుర్వాసనను కూడా వెదజల్లుతోందని, రాత్రి వేళల్లో ఇళ్లకు వెళ్లడానికి మహిళలు, వృద్ధులు, పిల్లలు భయపడుతున్నారని చాలా మంది ప్రజలు అంటున్నారు. కాలు బయట పెట్టాలంటేనే రాత్రి వేళల్లో భయం భయంగా తిరగవలసి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు అధికమైనప్పుడు సీజన్ వ్యాధులు కూడా ప్రభలే అవకాశం ఉంది. వాతావరణం సరిగ్గా లేనప్పుడు అధికారులు గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టి, డ్రైనేజీల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలి. ముఖ్యంగా ఎక్కడైనా నీరు నిల్వ ఉంటే బయటకు వెళ్లేలా చూడాలి. దోమల నివారణకు రాత్రి వేళల్లో ఫాగింగ్ కూడా చేయాలి. కానీ గ్రామంలో ఇవన్నీ చేసిన దాఖలాలు ఎక్కడ కూడా కనిపించడం లేదని గ్రామ ప్రజలు చెపుతున్నారు. అధికారుల అలసత్వంతో మేము రోగాల బారిన పడాల్సిందేనా అని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో పారిశుధ్య పనులపై సమీక్ష చేయవలసిన అధికారులు కూడా పట్టించుకోకపోవడంతో చెప్పేవారు లేక చేసేవారు లేక పారిశుధ్యం లోపించడంతో ప్రజలు ఎక్కడ రోగాల బారినపడతామని భయాందోళనకు గురవుతున్నారు. తాళ్ళపూడి పంచాయతీ ప్రక్కనే ఉన్న పంచాయతీ రోడ్ పై వర్షపు నీరు నిల్వ ఉండిపోతుంది. అలా నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు కుట్టి రోగాల బారిన పడతామని చుట్టుపక్కల వారు ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ సిబ్బంది నిత్యం చూసే పంచాయతీ ప్రక్క రోడ్ పరిస్థితి ఇలా ఉంటే మిగిలిన పంచాయతీ రోడ్ల పరిస్థితి ఏంటో ఆలోచించవలసిన విషయం. ఇప్పటికైనా సంభదిత అధికారులు తాళ్ళపూడి గ్రామంలో పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టి ప్రజలు రోగాల బారిన పడకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

# దెయ్యాలు వేదాలు వల్లించినట్లు వైసిపి నాయకులు మాట్లాడుతున్నారు

### రాముడు లాంటి ఎమ్మెల్యే బండారుని విమర్శించే అర్హత జగ్గిరెడ్డికి లేదు.. ఆలమూరు మండల కూటమి నాయకులు.



**ఆలమూరు, పెన్ పవర్,జూలై 27:** ప్రజలు ఛీ కొట్టినా బుద్ధి తెచ్చుకోకుండా దెయ్యాలు వేదాలు వల్లించినట్లు వైసిపి నాయకులు సిగ్గూ,ఎగ్గూ లేకుండా కూటమి ప్రభుత్వంపై అడ్డగోలు విమర్శలు చేస్తున్నారని ఆలమూరు తెలుగుదేశం మండల అధ్యకుడు ఈదల సత్తిబాబు,ప్రధాన కార్యదర్శి సలాది నాగేశ్వరరావు, బీసీ నాయకులు కాలా సాయిబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు సాలి సత్యనారాయణ, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ మెర్ల గోపాలస్వామి తదితర నాయకులు దుయ్యబట్టారు. ఆదివారం ఆలమూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారంతా మాట్లాడారు. శనివారం స్థానిక వినాయక కన్వెన్షన్ లో వైకాపా జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి బాబు ష్యూరిటీ సభ పెట్టి అబద్ధాలతో ప్రజలను మభ్య పెట్టాలని చూశారని విమర్శించారు. ఐదేళ్ల వైకాపా పాలనలో అరాచకం, అవినీతి తప్ప అభివృద్ధి లేదని అందుకే ప్రజలు ఆ పార్టీని గత ఎన్నికల్లో భూస్థాపితం చేశారని అన్నారు. రైతుల భూములను దోచేందుకు భూ భక్షక చట్టం తెచ్చిన ఘనత జగన్ కి, వైకాపాకి దక్కితే దాన్ని రద్దు చేసి పేద రైతులకు మేలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే కూల్చివేతలు, రంగుల మార్పులతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తే, కూటమి అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెట్టిస్తుందని అన్నారు. గత ఐదేళ్లలో కొత్తపేట నియోజకవర్గంలో జరిగిన అరాచక పాలన ఈ నియోజకవర్గ ప్రజలు మరొక 100 ఏళ్ళైనా మర్చిపోలేరన్నారు. మద్యం, ఇసుక అంశాలపై మాట్లాడే అర్హత జగ్గిరెడ్డికి లేదన్నారు. చీప్ లిక్కర్ అమ్మి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడి, అవినీతిలో మునిగితేలిన మీరు కూడా మాట్లాడతారా? అని ప్రశ్నించారు. జగ్గిరెడ్డి స్వగ్రామం గోపాలపురంలో సుమారు రూ 3 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత బండారుకు దక్కుతుందన్నారు. తొలి ఏడాదిలోనే రూ.150 కోట్ల నిధులను తెచ్చి నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే బండారు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేని జగ్గిరెడ్డి ఇష్టం వచ్చినట్లు అసత్యాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. రాముడు లాంటి బండారుని విమర్శించే హక్కు జగ్గిరెడ్డికి లేదన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక వాడపల్లి, చింతలూరు ఆలయాలు అభివృద్ధి ఏ విధంగా జరుగుతుందో కళ్ళారా చూడాలని వ్యాఖ్యానించారు. నియోజకవర్గంలోని అనేక ఆలయాలతో పాటు గోపాలపురంలోని ఆలయాలకు కూడా దేవాదాయ శాఖ నుంచి నిధులు తెప్పించిన ఘనత ఎమ్మెల్యే బండారు దక్కుతుందన్నారు. ఇలా ఉంటే చింతలూరు నూకాంబికా అమ్మవారికి ఆ గ్రామానికి చెందిన వైసిపి నాయకులు గత ప్రభుత్వ హయాంలో ప్రజల నుంచి సేకరించిన వెండిని సైతం ఇంకా దేవస్థానానికి జమ చేయలేదని విమర్శించారు. గత ప్రభుత్వ హయంలో ఇసుక, మద్యం అమ్మకాల్లో వైసిపి నాయకులు అడ్డంగా దోచుకుని ప్రజల్ని పీడించారని విమర్శించారు. ఎమ్మెల్యే బండారుకి మద్యం అమ్మకాల్లో కమిషన్ వస్తుందని జగ్గిరెడ్డి చేసిన విమర్శని తీవ్రంగా దుయ్యబట్టారు. రావులపాలెంలో బార్ పెట్టి మద్యం అమ్మకాల్లో కమిషన్లు, ఇసుక దందాలు, భూదందాలు చేసి ప్రజల తిరస్కారానికి గురైన జగ్గిరెడ్డి భారీ ఓటమిని మర్చిపోలేక కడుపు మంటతో ఇష్టా రీతిన ఎమ్మెల్యే బండారుపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. గత వైకాపా పాలనలో ఇసుక లారీ రూ.40 వేల నుంచి రూ.50వేల వరకూ అమ్మిన చరిత్ర ఉందన్నారు. ఇప్పుడు అదే లారీ ఇసుక ఎనిమిది నుంచి పదివేలకు లభిస్తుందన్నారు. ఎవరిది దోపిడీ పాలన? ఎవరిది ప్రజాపాలన అనేది దీన్ని బట్టి అర్ధమవుతుందన్నారు. గత ప్రభుత్వంలో కాలువల్లో గడ్డిపరక కూడా తియ్యని దుస్థితిని గుర్తు తెచ్చారు. ఇప్పుడు వెళ్ళి కాలువలను చూస్తే ఏ విధంగా పూడికతీతలు జరిగాయో జగ్గిరెడ్డికి అర్ధమవుతుందన్నారు. తమ నాయకుడు బండారుని విమర్శిస్తే తాము ఊరుకునేది లేదన్నారు. మరోమారు వైకాపా నాయకులు అవాకులు చవాకులు పేలితే మరలా ప్రెస్ మీట్ పెట్టి గట్టిగా సమాధానం చెబుతామన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# చారిత్రక పట్టణంపై దుష్ప్రచారాన్ని తగదు

### ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప

**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 27:** చారిత్రక పట్టణంగా ప్రసిద్ధిగాంచిన పెద్దాపురం పట్టణంపై దుష్ప్రచారం తగదని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. ఆదివారం డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)తో కలిసి నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ పెద్దాపురం పట్టణం అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతోందని, ఈ క్రమంలో పెద్దాపురం పట్టణంపై సామాజిక మాధ్యమాల ద్వారా అసత్య ప్రచారాలను చేయడం సరికాదన్నారు. గతంలో ఎప్పుడో జరిగిన సంఘటనలు దృష్టిలో ఉంచుకుని ఇప్పుడు ఏదో జరుగుతున్నట్లు చెప్పడం సబబు కాదన్నారు. సూర్యబలిజ సామాజిక వర్గానికి చెందినవారు ప్రస్తుతం ఎంతో ఉన్నతంగా జీవనాన్ని కొనసాగిస్తున్నారని, అలాగే ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాల్లో స్థిరపడి గౌరవంగా జీవిస్తున్నారన్నారు. పెద్దాపురంపై యూట్యూబర్ తులసీచంద్ చేసిన కథనంపై సమగ్ర విచారణ జరిపే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో వస్తున్న తప్పుడు ప్రచారం కారణంగా పెద్దాపురం పట్టణ ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని, పైగా దీన్ని రాజకీయ నాయకులకు ఆపాదించడం సరికాదన్నారు. విభిన్న సంస్కృతీ సంప్రదాయాలు కలిసిన పెద్దాపురం పట్టణ చరిత్రను దిగజార్చడం ఎంతమాత్రం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు రాజా సూరిబాబు రాజు, రంధి సత్యనారాయణ, నిమ్మకాయల రంగనాథ్, కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.







# ఎమ్మెల్యేకు హర్షం వ్యక్తం చేసిన కూటమి నాయకులు

## జనసేన మండల అధ్యక్షులు ఎం.సాయికృష్ణ.. జడ్పీటీసీ వాళ్ల రంగారెడ్డి,కూటమి నాయకులు

**వి.ఆర్.పురంపెన్.పవర్.జూలై.27:** రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి,కు కూటమి అధిష్టానం రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ చైర్ పర్సన్,గా పదవి ఇచ్చినందుకు జనసేన,తెలుగు దేశం పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.మండలంలోని రేఖపల్లి గ్రామంలో ఆదివారం జడ్పీటీసీ వాళ్ళ రంగారెడ్డి ఇంటి వద్ద జనసేన పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు వీర మహిళ అధ్యక్షతలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జడ్పీటీసీ వాళ్ళ రంగారెడ్డి జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ మాట్లాడుతూరంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష,దేవి ఏజెన్సీ ప్రాంతంలోని మండలాల్లో ప్రజలతో విశేషమైన ఆదరణ పొందుతూ సుపరిపాలనలో తొలిఅడుగు వేస్తూ ముందుకు వెళ్తున్నారని,తెలిపారు. రాబోవు కాలంలో ఉన్నతమైన పదువులు రావాలని,రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ చైర్ పర్సన్,గా ఆదివాసీలకు సేవలు అందించాలని, కోరారు.మొట్టమొదటి సారిగాఎమ్మెల్యే అసెంబ్లీలో మాట్లాడిన తీరు నియోజకవర్గ ప్రజలు గుండెల్లో గుర్తుందని, కొనియాడారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బీరక సూర్య ప్రకాశ్ రావు,జన సేన పార్టీ కార్యదర్శి బాగుల అంజన్ రావు, నాయకులు ముంజపు సాయిరాం,కొపేల లక్ష్మణ్, ముంజపు శ్రీరామ్, జనసేన పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కాపవరం పీఏసీఎస్ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం

**కొవ్వూరు, పెన్ పవర్, జులై 27:** మండలంలోని కాపవరం పీఏసీఎస్ పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం జరిగింది. ఈ మహోత్సవానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం, సంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తో కలిసి కొవ్వూరు నియోజకవర్గం శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు కార్యక్రమంలో పాల్గొన్నారు. కాపవరం పీఏసీఎస్ నూతన అధ్యక్షులుగా సుంకర సత్తిబాబు, ఇద్దరు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కాపవరం పీఏసీఎస్ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం

## మమత స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో డా,కత్తి పద్మారావు జన్మదిన వేడుకలు

అమలాపురం పెన్ పవర్ జూలై 27 :డా,బిఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా అమలాపురం ఎర్రవంతెన వద్ద మమత స్వచ్ఛంద సేవా సమితి వ్యవస్థాక అధ్యక్షులు అద్యక్షులు డా, కోరుకొండ జాన్ ఆద్వర్యంలో అధిక విద్యావంతుడు కవి రచయిత మేధావి పోరాట యోదుడు అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన డా కత్తి పద్మారావు పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో కోరుకొండ జాన్ మాట్లాడుతూ కత్తి పద్మారావు కారంచేడు చుండూరు బాదితులకు అండగా నిలబడి పోరాటం చేసిన నాయకుడుని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సమాజ సేవకులు డా,కోట హనుమంతరావు,పందిరి సుబ్బరాజు,దకవరపు రాజు,అంబటి సత్తిబాబు,గోసంగి వెంకటేష్,బుంగ శ్రీను,జల్లి వెంకటేశ్వరావు, బుజ్జి పాల్లొని కత్తి పద్మారావు కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



# రౌడీయిజం, అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

## డిఎస్పి మురళీమోహన్

**ఆలమూరు పెన్ పవర్,జూలై 27:** రౌడీయిజం అల్లర్లు అసాంఘిక కార్యకలాపాలు వంటి వాటికి ఎవరైనా పాల్పడినట్లయితే కఠిన చర్యలు తప్పవని డిఎస్పి సుంకర మురళీమోహన్ హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలోని స్టేషన్ వద్ద రౌడీ షీటర్లకు ప్రత్యేక అవగాహన సదస్సు సిఐ సిహెచ్.విద్యాసాగర్, ఎస్సై జి.నరేష్ తో కలిసి ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలో పలువురిపై రౌడీ షీట్ నమోదు చేయబడి ఉన్నాయన్నారు. వారందరినీ స్టేషన్ కి పిలిపించి చట్టం యొక్క నిబంధనలు, వాటి విధివిధానాలను క్షుణ్ణంగా వివరించడం జరిగిందన్నారు. చట్ట పరిధిలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని వ్యతిరేకించే వారిపై చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. సామాన్య ప్రజలను రెచ్చగొట్టే ధోరణికి గాని, వారిని ఇబ్బందులకు గురి చేసే విధానాలను అవలంబించితే అలాంటి వారిని గుర్తించి రౌడీషీట్ ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మంచి ప్రవర్తనతో ఎటువంటి మత్తుమందులకు బానిస కాకుండా వాటికి దూరంగా ఉంటూ, ముఖ్యంగా యువత సక్రమమైన జీవితాన్ని ఆచరించాలని వారు సూచించారు.



# ఐదుగురు పేకాట రాయుళ్ళు అరెస్ట్

**ఆలమూరు, పెన్ పవర్,జూలై 27:** మండల కేంద్రంలోని సంత మార్కెట్ వద్ద పేకాడుతున్న సమాచారంతో పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించారు. ఈ దాడులలో ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 13,310 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై జి.నరేష్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# గంజాయి మాయలో పడకండి

## కష్టపడితేనే భవిష్యత్తు బాగుంటుంది

### డొంకరాయిలో గంజాయి కేసుల్లో నేరస్థులకు కౌన్సెలింగ్ ఇచ్చిన ఎస్ఐ శివకుమార్



**చింతూరు, పెన్ పవర్, జూలై 27:**గంజాయి కేసులపై పోలీసు శాఖ కఠినంగా వ్యవహరిస్తోందని స్పష్టం చేస్తూ, డొంకరాయి ఎస్సై శివకుమార్ చేపట్టిన చర్యలు ప్రశంసనీయంగా మారాయి. జిల్లా ఎస్పీ అమిత్ భర్ధర్ ఐపీఎస్, చింతూరు అడిషనల్ ఎస్పీ పంకజ్ కుమార్ మీనా ఐపీఎస్ ఆదేశాల మేరకు, డొంకరాయి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి కేసుల్లో నేరస్థులుగా ఉన్నవారికి ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ గంజాయి వాడకం వల్ల జీవితాలు నాశనం అవుతున్నాయి. మళ్లీ ఆ మార్గంలోకి వెళ్లితే శిక్ష తప్పదు. ప్రతి ముద్దాయి పై సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేస్తాం. వారి కదలికలపై నిత్యనిఘా ఉంటుంది. ఒక్కసారి కాదు, ఇద్దరు కేసుల్లో నేరస్థులుగా ఉన్నవారిపై పిట్ ఎన్డీపీఎస్ చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. ఎస్సై శివకుమార్ మాటల్లో గంభీరతతో పాటు మార్పు తలపించే సలహాలు, హెచ్చరికలు ఉండడంతో నేరస్థులు ఆత్మవిమర్శకు లోనయ్యారు. కష్టపడితేనే భవిష్యత్తు బాగుంటుంది. గంజాయి మాయలో పడకండి అంటూ ఆయన చేసిన ఉద్దేశపూర్వక కౌన్సెలింగ్ అందరినీ ప్రభావితం చేసింది. ఈ సమావేశంలో స్థానిక పెద్దలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గొల్లపాలెం...కుయ్యేరు రోడ్డు పనులకు మంత్రి సుభాష్ చొరవ

## రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సమర్ధ నేతృత్వంతో మళ్లీ ప్రారంభం కానున్న రహదారి నిర్మాణం

**కాజులూరు, పెన్ పవర్, జూలై 27:** కుయ్యేరు%-%గొల్లపాలెం రహదారి పనులు త్వరలో ప్రారంభమవనున్నాయని కూటమి నాయకులు అధికారికంగా తెలిపారు. కాజులూరు మండలంలో విలీనమైన అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా, గతంలో మధ్యలో ఆగిపోయిన రహదారి పనులను తిరిగి ప్రారంభించేందుకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చొరవ చూపినట్లు కూటమి నాయకులు డాక్టర్ అన్యం శ్రీరామచంద్రమూర్తి (రాము) వెల్లడించారు.జనాభా అవసరాలకు అనుగుణంగా తాగునీరు, డ్రైనేజీ, వీధిలైట్లు, రోడ్లు వంటి మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుంద న్నారు.ఒక్క కాజులూరు మండలానికే జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా రూ.3.4 కోట్లు, బీటీ రోడ్లకు రూ.2.8 కోట్లు ఖర్చు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అలాగే శలపాక%-%తణుకువాడ రోడ్డుకు రూ.2.8 కోట్లు, కాజులూరు గ్రామానికి ఎన్జీఆర్ఎస్ నిధుల నుంచి రూ.30 లక్షలు ఖర్చు చేశామని వివరించారు. ఫేజ్-2లో మరో రూ.20 లక్షల విడుదలకు సిద్ధంగా ఉందన్నారు.తిప్పారాజుపాలెం%-%తాళ్లరేవు రహదారి రూ.9 కోట్ల బిడ్డింగ్‌తో పూర్తికానున్నదని, రహదారి పనులు నెలరోజుల్లో ప్రారంభమవుతాయని తెలిపారు. అలాగే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మొత్తం రూ.2 కోట్లు ఖర్చు చేయగా, అందులో కాజులూరు మండలానికి రూ.40 లక్షలు మంజూరయ్యాయని వెల్లడించారు.

గొల్లపాలెం%-%కుయ్యేరు రోడ్డు పనులు గతంలో కాంట్రాక్టర్ మార్పుల కారణంగా నిలిచిపోయిన మాట వాస్తవమే, అయితే మాజీ కాంట్రాక్టర్‌కు రూ.14.5 కోట్లు పెండింగ్ బిల్లులు ఉన్నాయని తెలిపారు. ఈ సమస్యను మంత్రి సుభాష్ స్వయంగా తలదన్నుకుని, సీఎం మరియు ఫైనాన్స్ శాఖ దృష్టికి తీసుకెళ్లినందున పునరుద్ధరణకు మార్గం సుగమమైందని పేర్కొన్నారు.ఈ రహదారి పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని, ప్రతిపక్షాలు చేస్తున్న పనులు జరగవు అనే ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని ఆయన తేల్చిచెప్పారు. "మేము ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కట్టుబడి ఉన్నాం. గొల్లపాలెం%-%కుయ్యేరు రహదారి నిర్మాణం మా బాధ్యత" అని స్పష్టంచేశారు.

సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయని, దాని ఆధ్వర్యంలో పేదల విద్య, వైద్యం, ఉపాధి కోసం లక్షలాది రూపాయలు స్వచ్ఛందంగా ఖర్చు చేస్తూ మంత్రి వాసంశెట్టి సుభాష్ గారు ప్రజల పట్ల తన మమకారాన్ని చూపుతున్నారని రాము పేర్కొన్నారు. ఆయన వికలాంగులకు, క్యాన్సర్ బాధితులకు వంటి అనేక గుణాత్మక సేవలతో ప్రజల్లో



విశ్వాసాన్ని సంపాదించారని తెలిపారు.ఈ సమావేశంలో డాక్టర్ బాబు, బొండా వెంకన్న, మేడిశెట్టి పెద్ద, యాళ్ల వెంకటరమణ, చోడిశెట్టి శ్రీను తదితర కూటమి నేతలు పాల్గొన్నారు.కూటమి ప్రభుత్వం అంటే అభివృద్ధికి చిరునామా అని, ప్రజా సంక్షేమం కేంద్రీకరించి పనిచేస్తుందని నాయకులు పేర్కొన్నారు.



## అన్నవరం కళామందిరంలో భక్తిరసమయ సంస్కృతిక వేడుకలు

### సంగీతం, నాట్యం, నాటికలతో భక్తుల మంత్రముగ్ధం చేసిన కళా కార్యక్రమాలు

**శంఖవరం, పెన్ పవర్, జూలై 28:** శంఖవరం మండలం అన్నవరం లోని శ్రీ రాజా వెంకటరామరాయ కళామందిరం వేదికగా ఆదివారం ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాలు భక్తి, భావం, భారతీయ కళా సంపదల సమన్వయంగా ఆకట్టుకున్నాయి.సంగీతం, నాట్యం, నాటికల రూపంలో సాగిన ఈ కళా వైభవం భక్తులందరినీ మంత్రముగ్ధులను చేసింది. వినూత్న ప్రదర్శనలతో కూడిన ఈ వేడుకలు అన్నవరం వచ్చిన భక్తులకు ప్రత్యేక అనుభూతిని కలిగించాయి.భక్తి పరవశంలో ఈ కార్యక్రమాలను తిలకించిన భక్తులు, దేవస్థాన నిర్వహణను అభినందించారు. భారతీయ సంప్రదాయ కళలను ప్రోత్సహిస్తూ, ఆనందాన్ని పంచేలా నిర్వహించిన ఈ వేడుకలు అన్నవరం పవిత్రతకు మరింత మిళితమయ్యాయని భక్తులు పేర్కొన్నారు.

## మానవత సంస్థ సేవా కార్యక్రమాలపై సమావేశం

**పెనుమంట్ర,పెన్ పవర్, జూలై 27:** మానవత సంస్థ నిర్వహిం చిన నెలవారీ సమావేశం ఆదివారం సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు శిరం విశ్వనాథం ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో, ప్రముఖ రచయిత మరియు సీనియర్ జర్నలిస్టు యన్.కె నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై మానవత విలువల ప్రాముఖ్యతను తెలిపారు. సంస్థ స్థాపకులు రామచంద్రారెడ్డి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సేవా కార్యక్రమాలను విస్తరించాల్సిన అవసరాన్ని మరో ముఖ్య అతిథి రంజిత్ స్వామీజీ వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ యోగ అనేది శారీరక ఆసనాలకు మించిపోయి ఉత్తమ జీవనశైలి సాధనగా ఉండాలి అని వివరించారు.ఈ సందర్భంగా, ఇద్దరు ప్రమాద బాధితులకు వైద్య సహాయంగా మొత్తం రూ.12,000 ఆర్థిక సహాయాన్ని సంస్థ అందజేసింది. సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు సభ్యులు పాల్గొని గ్రామస్థాయిలో సేవా కార్యక్రమాల విస్తరణపై తమ సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.






## సభార్డినేట్ కమిటీ చైర్మన్‌గా ఎంఎల్సీ తోట త్రిమూర్తులు నియామకం

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ

**కాజులూరు, జూలై 27, పెన్ పవర్:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంటూ రాష్ట్ర సభార్డినేట్ కమిటీ చైర్మన్‌గా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులును నియమిస్తూ శనివారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకంతో ఆయనకు పాలనా వ్యవహారాల్లో కీలక బాధ్యతలు అప్పగించబడినట్లు అధికార వర్గాలు తెలిపాయి.తోట త్రిమూర్తులు రాజకీయ, పరిపాలన అనుభవం కలిగిన ప్రముఖ నేతగా పేరుగాంచారు. వృద్ధి, సంక్షేమం , నాణ్యమైన సాంకేతిక ఆధారిత పాలన లక్ష్యంగా ఏర్పడిన సభార్డిన్రెట్ లెజిస్లేచర్ కమిటీలో ఆయనను చైర్మన్‌గా నియమించడం ద్వారా ప్రభుత్వ విధానాలకు మరింత వేగం, దిశా నిర్దేశం లభించనుంది. కాజులూరు మండల పరిధిలోని తోట అభిమానులు సూరంపూడి భాను (కృష్ణ),వంగా రంగ ఈ సందర్భంగా పలువురు నేతలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తోట త్రిమూర్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలో సుస్థిర అభివృద్ధి సాధనలో ఆయన పాత్ర మరింత కీలకమవుతుందని వారు అభిప్రాయపడ్డారు.

# రైతన్నల పక్షాన కూటమి ప్రభుత్వం:పితాని వెంకట్

## జుత్తిగ సొసైటీకి కొత్త నేతలు ... నూతన నాయకత్వంతో కొత్త ఆశలు

**పెనుమంట్ర, పెన్ పవర్, జూలై 27:** రైతన్నల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలుగుదేశం పార్టీ యువనేత పితాని వెంకట్ వెల్లడించారు. జుత్తిగ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) నూతన చైర్మన్‌గా వీరవల్లి రాంబాబు పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.పితాని వెంకట్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు సంక్షేమాన్ని ప్రథమ ప్రాధాన్యంగా తీసుకున్నదని అన్నారు. పంట కాలువల పూడికతీత, ఇన్‌పుట్ సబ్సిడీలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువుల సరఫరా, పంటల బీమా వంటి చర్యల ద్వారా రైతులకు భరోసా కల్పించిందని తెలిపారు.రైతుల ఆశల చెరువు నూతన చైర్మన్ వీరవల్లి రాంబాబు మాట్లాడుతూ, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ ఇచ్చిన బాధ్యతను న్యాయంగా నెరవేర్చుతానని, రైతుల సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా చూస్తానన్నారు. జుత్తిగ సొసైటీ పరిధిలో రైతుల సమస్యల పరిష్కారానికి పరిపూర్ణంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సొసైటీ త్రిసభ్య కమిటీగా పోతంశెట్టి వెంకటరెడ్డి, గుత్తుల శ్రీను (ఎర్రబ్బులు) సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామస్థులు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి నాయకులను పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం చైర్మన్ బుల్లి రామిరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు గూడూరు మురళి, సీనియర్ నాయకులు గొలుగూరు శ్రీనివాసరెడ్డి, నల్లమిల్లి నర్సిరెడ్డి, బీజేపీ నాయకులు బ్రహ్మానంద రెడ్డి, జనసేన నాయకులు వీరవల్లి ఇంద్రయ్య, నరసింహామూర్తి, వీరవల్లి సత్యనారాయణ, నరాలశెట్టి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

